తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
27 ఏప్రిల్ 2024
సంపుటి : 01
సంచిక : 329
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## హరీష్ రావు నీ రాజీనామా
# రెడీగా పెట్టుకో



- ఆగస్ట్ 15తో సిద్దిపేటకు పట్టిన శని విరగడ
- హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపం
- మోసం చేయాలనుకుంటే..అమరవీరుల స్థూపం యాదికొస్తది
- హరీష్ డ్రామాలపై మండిపడ్డ సిఎం రేవంత్ రెడ్డి
- సోషల్ మీడియా ప్రతినిధుల భేటీలో సిఎం రేవంత్

తరంగాలు-హైదరాబాద్,

మోసం చేయాలనుకునే ప్రతీసారి హరీష్‌కు అమరవీరుల స్థూపం గుర్తొస్తది అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావుత గన్‌పార్క్ వద్దకు రావడంపై సీఎం స్పందిస్తూ... హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపమన్నారు. ఇన్నాళ్లు ఎప్పుడైనా అమరుల స్థూపం దగ్గరకు వెళ్లారా? అని ప్రశ్నించారు. చాంతాడంత లేఖ రాసుకొచ్చి రాజీనామా లేఖ అంటున్నారని.. రాజీనామా లేఖ అలా ఉండదని చెప్పుకొచ్చారు. హరీష్ తన మామ చెప్పిన సీస పద్యమంతా లేఖలో రాసుకొచ్చారంటూ సెటైర్ విసిరారు. స్పీకర్ ఫార్మాట్‌లో లేకుంటే రాజీనామా లేఖ చెల్లదన్నారు. హరీష్ రావు తెలివి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. హరీష్ తెలివి మోకాళ్లలో కాదు... అరికాళ్లలోకి జారినట్టుందంటూ వ్యాఖ్యలు చేశారు. హరీష్.. ఇప్పటికీ చెబుతున్నా.. నీ సవాల్‌ను -మిగతా 2 లో



## ప్రజాస్వామ్యానికి ఎంతో శుభదినం


- సుప్రీం తీర్పుపై ప్రధాని మోడీ వెల్లడి

తరంగాలు-పాట్నా,

ఈవీఎం-వీవీప్యాట్ పై సుప్రీంకోర్టు బలమైన తీర్పు ఇచ్చిందని, పేపర్ బ్యాలెట్ రూపంలో పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలన్న వాదనను తోసిపుచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు ప్రజాస్వామ్యానికి ఎంతో శుభ దినమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ గౌరవించలేదని విమర్శలు గుప్పించారు. బీహార్ లోని అరారియాలో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడుతూ, బీహార్‌లో గత పాలకుల హయాంలో బూత్ క్యాప్చరింగ్ అనేది సర్వసాధారణ విషయంగా ఉండేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కోటా కిందకు బీహార్ ముస్లింలను తీసుకురావాలనే యోచనలో ఉందని కూడా ప్రధాని ఆరోపించారు. రాజ్యాంగాన్ని కానీ,-మిగతా 2 లో

## తెలంగాణలో మండుటెండలు

- వచ్చే ఐదురోజులు వడగాలులు
- గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలుగా నమోదు
- పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ
- వాతావరణశాఖ అధికారుల హెచ్చరిక




తరంగాలు-న్యూఢిల్లీ,

దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 88 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో రెండోవిడత పోలింగ్ పూర్తయ్యింది. మధ్యాహ్నం 3 గంటల వరకూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన సమాచారం మేరకు త్రిపురలో గరిష్టంగా 68.92 శాతం పోలింగ్ నమోదు కాగా, మహారాష్ట్రలో -మిగతా 2 లో



## భార్య తెచ్చిన "స్త్రీధనం"పై భర్తకు హక్కులేదు

- స్త్రీలకు చెందిన సంపూర్ణ ఆస్తిగా మిగిలిపోతుంది
- సుప్రీంకోర్టు సంచలన తీర్పు

తరంగాలు-న్యూఢిల్లీ,

భర్తలకు తమ భార్యలు తీసుకువచ్చిన స్త్రీధనంపై నియంత్రణ ఉండదని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఆపద సమయాల్లో వాటిని ఉపయోగించినప్పటికీ, అది స్త్రీలకు చెందిన సంపూర్ణ ఆస్తిగా మిగిలిపోతుందని సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. ఒక మహిళ పోగొట్టుకున్న -మిగతా 2 లో



## రెండోదశ పోలింగ్ పూర్తి

-ఎండల తీవ్రతతో ఉదయమే ఓటేసిన ఓటర్లు
-త్రిపురలో గరిష్టంగా 68.92 శాతం పోలింగ్
-మహారాష్ట్రలో కనిష్టంగా 43.01 శాతం నమోదు
-ఎండల తీవ్రతకు కేరళలో నలుగురు మృతి

న్యూఢిల్లీ,
దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 88 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో రెండోవిడత పోలింగ్ పూర్తయ్యింది. మధ్యాహ్నం 3 గంటల వరకూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన సమాచారం మేరకు త్రిపురలో గరిష్టంగా 68.92 శాతం పోలింగ్ నమోదు కాగా, మహారాష్ట్రలో కనిష్టంగా 43.01 శాతం పోలింగ్ నమోదైంది. కాగా, అసోంలో 60.32 శాతం, బీహార్‌లో 44.24 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 63.32 శాతం పోలింగ్



## కాంగ్రెస్ దిగజారి ప్రకటనలు చేస్తుంది

- ఇటలీ నేషనల్ కాంగ్రెస్ పార్టీగా కాంగ్రెస్
- కాంగ్రెస్ బ్రిటిష్ వారసత్వాన్ని కొనసాగిస్తుంది
- కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి

తరంగాలు-హైదరాబాద్,

కాంగ్రెస్ దిగజారి ప్రకటనలు చేస్తుందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి అన్నారు.ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ వారసత్వాన్ని కొనసాగిస్తుందని, ఇటలీకి చెందిన సోనియా గాంధీని దేశ ప్రధాని చేయాలని చూశారన్నారు. మా పార్టీ సోనియా ప్రధాని కావడాన్ని అడ్డుకుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదు ఇటలీ నేషనల్ కాంగ్రెస్ పార్టీగా కాంగ్రెస్ మారిందని ఆయన విమర్శించారు. ఎన్నికల వ్యవస్థ నిర్వీర్యం చేసింది కాంగ్రెస్ అని, దేశానికి పట్టిన దరిద్రం కాంగ్రెస్.. పదేళ్ల క్రితం ఇటలీ కాంగ్రెస్ ను దేశ ప్రజలు వదులుకున్నారన్నారు కిషన్ రెడ్డి. దేశ ప్రజలు ఈ దరిద్రాన్ని మళ్లీ దరికి చేరనివ్వరని ఆయన అన్నారు. బీజేపీ వస్తే రిజర్వేషన్లు ఉండవని పిచ్చి వాదనలు చేస్తుంది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ బ్రిటిష్ సంప్రదాయాలను కొనసాగిస్తుందన్నారు కిషన్ రెడ్డి. దేశాన్ని విభజించు, పాలించు విధానాన్ని అవలంభిస్తుంది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ వాళ్లు ఇటలీ కోసం పుట్టారు.. ఇటలీ కోసమే చస్తారన్నారు -మిగతా 2 లో

# ప్రధాని మోడీలో
## ఓటమి భయం



- దేశ సంపదను బడా పారిశ్రామికవేత్తల పాలు చేశారు
- కాంగ్రెస్ రాగానే పేదలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తాం
- వేదికలపై ఏడ్చినా ఆశ్చరపోనక్కర్లేదు
- కర్నాటక ఎన్నికల ప్రచారంలో రాహుల్

తరంగాలు-బిజాపూర్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలకాలంలో ఎన్నికల ప్రసంగాల్లో నెర్వస్‌గా కనిపిస్తున్నారని, కొద్ది రోజుల తర్వాత బహుశా స్టేజిపైనే ఆయన కన్నీళ్లు కార్చే అవకాశం లేకపోలేదని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. 24 గంటలూ ప్రజల దృష్టిని మళ్లించేందుకుకే ఆయన ప్రయత్నిస్తుంటారని విసుర్లు విసిరారు. కర్ణాటకలోని బిజాపూర్‌లో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ ఈ -మిగతా 2 లో



## హరీష్ రావు డ్రామాలు కట్టిపెట్టు

- ఇదో కొత్త అగ్గిపెట్టె డ్రామా తప్ప మరోటి కాదు
- రాజీనామాను స్పీకర్ ఫార్మాట్‌లో ఇవ్వు
- రుణమాఫీ చేసి తీరుతాం..నీ రాజీనామాను తీసుకుంటాం
- హరీష్‌రావు సవాల్‌పై ఘాటుగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి

2 లో

## ప్రజాస్వామ్యానికి ఎంతో శుభదినం

(మొదటి తరువాయి)

ప్రజాస్వామ్యాన్ని కానీ కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ లెక్కచేయలేదు. దశాబ్దాలుగా ప్రజలను ఓటు హక్కు వినియోగించుకోనీయలేదు. బూత్ క్యాప్చరింగ్ అనేది సర్వసాధారణ విషయంగా ఉండేది. ప్రజలను ఓటు వేయడానికి బయటకు కూడా రానిచ్చే వారు కాదు. ఇప్పుడు అలా కాదు. పేదలు, నిజాయితీ ఓటర్ల బలం ఈవీఎంలు. ఆ కారణంగానే ఈవీఎంలను వదిలించుకోవాలని కాంగ్రెస్, ఆర్జేడీ ప్రయత్నాలు చేశాయి. అయితే, ఇవాళ సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా తీర్పు చెప్పింది. పాత పద్ధతిలో బ్యాలెట్ పత్రాల ఓటింగ్‌ను వెనక్కి తెచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పింది' అని ప్రధాని అన్నారు. ఆ౹౸ెతి: వీవీప్యాట్లపై పిటిషన్లను కొట్టేసిన సుప్రీం కోర్టు.. వ్యవస్థను గుడ్డిగా వ్యతిరేకించవద్దని హితవు కర్ణాటక తరహాలోనే ఓబీసీ రిజర్వేషన్ పరిధిలోకి ముస్లింలను తీసుకురావాలని కాంగ్రెస్ కోరుకుంటోందని ప్రధాని ఆరోపించారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల హక్కులను కొల్లకొట్టేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ విషయాన్ని తాను ఎంతో బాధ్యతాయుతంగా చెబుతున్నానని వివరణ ఇచ్చారు. మతఆధారిత రిజర్వేషన్లు ఉండరాదని బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ చాలా స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ పార్టీ మత ఆధారిత రిజర్వేషన్ల అమలుకు ప్రయత్నిస్తోందన్నారు. కర్ణాటకలో ఓబీసీ కమ్యూనిటీని కాంగ్రెస్ వంచించిందని, ఓబీసీ జాబితాలో ఆర్థిక స్థోమతతో నిమిత్తం లేకుండా ముస్లింలను చేర్చిందని అన్నారు. దీంతో ప్రస్తుతం ఓబీసీల వాటాలోని 27 శాతం రిజర్వేషన్ ముస్లింల ఖాతాలోకి వెళ్లిపోయిందన్నారు. బీహార్‌తో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇదే పద్ధతి అమలు చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోందని మోదీ ఆరోపించారు.

## భార్య తెచ్చిన "స్త్రీధనం"పై భర్తకు హక్కులేదు

(మొదటి తరువాయి)

బంగారానికి బదులుగా రూ.25 లక్షలు చెల్లించాలని ఒక వ్యక్తిని కోర్టు ఆదేశించింది. భర్తలు తమ భార్యలకు 'స్త్రీ ధన్'ని తిరిగి ఇవ్వాల్సిన నైతిక బాధ్యతను ఎత్తి చూపింది. తన వివాహం సమయంలో తన కుటుంబం 89 సవర్ల బంగారం గిఫ్టుగా ఇచ్చిందని, తన తండ్రి రూ. 2 లక్షల చెక్కుని తన భర్త బహుమతిగా ఇచ్చారని మహిళ పేర్కొంది. అయితే, తన బంగారు ఆభరణాలన్నింటిని తన భర్త స్వాధీనం చేసుకుని, భద్రపరిచే నెపంతో అతని తల్లికి ఇచ్చాడని చెప్పింది. అయితే, తన భర్త, అత్తగారు వారి ఆర్థిక సమస్యలను తీర్చుకోవడానికి తన బంగారాన్ని దుర్వినియోగం చేశారని పేర్కొంది. 2011లో కుటుంబ న్యాయస్థానం ఈ కేసును విచారించి మహిళ బంగారు ఆభరణాలని భర్త, అతని తల్లి దుర్వినియోగం చేశారని సదరు మహిళకు అనుకూలంగా తీర్పు చెప్పింది. అయితే, మహిళ తన వాదనల్ని రుజువు చేయలేదని పేర్కొంటూ కేరళ హైకోర్టు ఈ నిర్ణయాన్ని పాక్షికంగా రద్దు చేసింది. స్త్రీధనం అనేది మహిళ ఆస్తిగా మిగిలిపోతుందని, దానిపై భర్తకు నియంత్రణ ఉండదనే సూత్రాన్ని సమర్థిస్తూ ఆ మహిళ సుప్రీంకోర్టుని ఆశ్రయించింది. వివాహంలో నమ్మకం, పరస్పర అవగాహన అవసరమని, మొదటి నుంచి స్త్రీ తన భర్తను విశ్వసించలేదని భావించడం అసంభవమని కోర్టు పేర్కొంది. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం విమర్శించింది. పెళ్లి ఫోటోలను చూస్తే సదరు మహిళ అత్తగారింటికి తగినంత నగలను తీసుకువచ్చినట్లు పేర్కొంది. కాలక్రమేణా జీవన వ్యయం పెరుగుదలను పరిగణలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, 2009లో రూ. 8.90 లక్షల విలువైన 89 సవర్ల బంగారానికి బదులుగా మహిళకు రూ. 25 లక్షలు చెల్లించాలని ఆదేశించింది.

## కాంగ్రెస్ దిగజారి ప్రకటనలు చేస్తుంది

(మొదటి తరువాయి)



అంతేకాకుండా..'ముస్లీం రిజర్వేషన్స్ ను ఏ ప్రాతిపాదికనా తీసుకువచ్చారు.. రాజ్యాంగాన్ని అవమానపరిచి.. జమ్మూ కాశ్మీర్ లో జిన్నా రాజ్యాంగాన్ని నడిపించారు.. బీజేపీ రిజర్వేషన్స్ తొలగిస్తుందని చెబితే నమ్మే వారు దేశంలో లేరు.. తప్పుడు ప్రచారాలతో కుట్ర పూరితంగా కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతుంది.. తెలంగాణలో బీసీల రిజర్వేషన్స్ కు ఎవరు గండీ కొడుతున్నారో రేవంత్ రెడ్డి చెప్పాలి.. రాహుల్ గాంధీని ప్రశ్నిస్తున్న.. బీసీ రిజర్వేషన్స్ పేరుతో అన్యాయం జరగుతుందా కాదా చెప్పాలి.. తెలంగాణలో రిజర్వేషన్స్ పేరుతో తప్పుడు మాటలు చెబుతున్నారు.. మదమెక్కి మాట్లాడుతున్నారా.? లో దాదాపు 50 సీట్లు బీసీలకు ఇవ్వాలి.. అందులో 30 ఇచ్చారు.. మిగతా ఎంఐఎం పార్టీ తొత్తులకు ఇచ్చారు.. దమ్ము ధైర్యం ఉంటే.. ముస్లీం రిజ్వరేషన్స్ రద్దు చెయ్యి రేవంత్.. బీసీ సీట్లలో ముస్లీంలకు సీట్లు ఇస్తూ.. బీసీలను అణగదొక్కుతున్నారు.. మీకు మా పార్టీ గురించి మాట్లాడే హక్కు ఉందా.. మీది ఇటలీ కాంగ్రెస్.. మాది పక్కా లోకల్ పార్టీ.. నోటికి ఏదొస్తే అది మాట్లాడితే చూస్తూ కూర్చుంటాం అనుకుంటున్నారా? కాంగ్రెస్ పార్టీ కనుచూపు మేరలో కూడా అధికారంలోకి వచ్చే అవకాశం లేదు.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశాన్ని మతపరమైన శక్తులకు, విదేశీ శక్తులకు పెద్దపీఠ వేస్తారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న దగ్గర కూడా కాంగ్రెస్ మీద ఎక్కడ ఆశ లేదు.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పటిష్టం చేశాం.. అంబేద్కర్ ను బ్రతికి ఉన్నప్పుడు అవమానించారు.. చనిపోయాక కూడా అవమానించారు.. అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వడానికి బీజేపీనే కారణం.. పీవీ నరసింహారావు శవాన్ని పార్టీ ఆఫీస్ దగ్గరికి రానివ్వకుండా చేశారు సోనియా.. దివంగత ప్రధానులు అందరికీ ఢిల్లీలో ఘాట్ లు ఉన్నాయి.. కానీ పీవీకి లేదు.. మీరు అవమానించిన పీవీకి మేము భారతరత్నతో గౌరవించాం.. మాది రిజ్వరేషన్స్ తీసే పార్టీ కాదు.. రిజర్వేషన్స్ కల్పించే పార్టీ.. నిజంగా ఛార్జ్ షీట్ తీయాలంటే కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలపైన ఛార్జ్ షీట్ తీయాలి.. ముస్లీం రిజర్వేషన్స్ బారాబర్ తీసేస్తాం.. మతపరమైన రిజర్వేషన్స్ రాజ్యాంగ విరుద్ధం అని హై కోర్ట్ తీర్పు ఇచ్చింది.. హై కోర్ట్ చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి సిగ్గు లేదు.. హై కోర్ట్ తీర్పుపైన సుప్రీం కోర్ట్ కు వెళ్లి స్టే తెచ్చుకున్నారు.. ప్యాంట్, టీ షర్ట్ వేసుకున్నంత మాత్రాన రాహుల్ గాంధీకి ఫాలోయింగ్ పెరగదు.. రాహుల్ గాంధీ పైన ట్రోల్స్ ను యువకులు ఎంజాయ్ చేస్తారు..' అని కిషన్ రెడ్డి తెలిపారు.

# హరీష్ రావు నీ రాజీనామా రెడీగా పెట్టుకో..

(మొదటి తరువాయి)

ఖచ్చితంగా స్వీకరిస్తున్నాం. పంద్రాగస్టులోగా రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం. నీ రాజీనామా రెడీగా పెట్టుకో అంటూ మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. పార్టీ నాయకులు, ప్రజలకు కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలు అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హరీశ్‌రావు మోసానికి ముసుగు అమరవీరుల స్తూపం. మోసం చేయాలనుకున్న ప్రతిసారీ ఆయనకు స్తూపం గుర్తొస్తుంది. హరీశ్ సవాల్‌ను స్వీకరించా.. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తానని చెప్పా. ఆ తేదీ తర్వాత సిద్దిపేటకు ఆయన శని వదిలిపోతుందన్నారు. రుణమాఫీ చేయలేకపోతే మాకు అధికారమెందుకు? దానికి రూ.30-40వేల కోట్లు అవుతుంది. కాళేశ్వరంలో మీరు దోచుకున్న రూ.లక్ష కోట్ల కంటే అది ఎక్కువా? హైదరాబాద్ చుట్టూ ఆక్రమించుకున్న వేలాది ఎకరాల కంటే ఎక్కువా?' అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇకపోతే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 సీట్లలో విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నిమిషం అలర్ట్‌గా ఉండాలన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలతో జరిగిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా భాజపా, భారాసపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా కార్యకర్తల రెక్కల కష్టంతో ఏర్పడిన ప్రభుత్వమిదని.. దాన్ని వారే కాపాడుకోవాలన్నారు. రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ సెమీఫైనల్స్ మాత్రమే. ఇప్పుడు ఫైనల్స్ ఆడుతున్నాం. సెమీస్‌లో బంగ్లాదేశ్ జట్టు లాంటి కేసీఆర్‌ను ఓడించాం. ఇప్పుడు పాకిస్థాన్ జట్టు లాంటి మోదీతో కొట్లాడాలి. భాజపా నేతలు అమిత్‌షా, జేపీ నడ్డా సహా ముఖ్యనేతలు తెలంగాణపై ముప్పేట దాడి చేస్తున్నారు. ప్రభుత్వ ఏజెన్సీలను ఉపయోగిస్తున్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. ఇలాంటి అంశాలను సమయస్ఫూర్తితో తిప్పికొట్టాలి. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. భాజపాది ఆర్ఎస్ఎస్ భావజాలం.. దేశంలో రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారు. కష్టపడి తెచ్చిన ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నారు. రేవంత్ లేకపోతే చాలు.. ఎవరైనా ఫర్వాలేదు అనే పరిస్థితికి భారాస నేతలు వచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో 12 సీట్లలో గెలిపిస్తే ఏడాదిలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ అంటున్నారు.. అదెలా సాధ్యం?ఇక్కడ అల్లాటప్పాగా కూర్చున్నామా? తండ్రి పేరు చెప్పుకొని కుర్చీలోకి వచ్చామా? ఇలాంటి వాటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొట్టాలని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ఎన్నికలు దేశానికి అత్యంత అవసరం. రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఉద్దేశంతోనే 400 సీట్ల నినాదాన్ని భాజపా చేస్తోంది. రిజర్వేషన్లు రద్దు చేసి ప్రభుత్వరంగ సంస్థలను అదానీ, అంబానీలకు అమ్మేసే కుట్ర జరుగుతోంది

# ప్రధాని మోడీలో ఓటమి భయం

(మొదటి తరువాయి)

వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి గత పదేళ్లలో పేద ప్రజల సొమ్ములను ఊడలాక్కున్నారని, దేశంలోని 70కోట్ల మంది జనాభా వద్ద ఉన్న ఆస్తికి సమానమైన సంపదను మోదీ కేవలం 22 మంది బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టారని అన్నారు. దేశంలో కేవలం ఒక శాతం మంది 40 శాతం సంపదను నియంత్రిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించి ఆర్థిక వ్యవస్థలో అందరినీ భాగస్వాములను చేస్తుందని హామీ ఇచ్చారు. బిలియనీర్లకు మోదీ నిధులు కట్టబెడితే తాము దేశంలోని పేదలకు నగదును అందజేస్తామని భరోసా ఇచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిందని రాహుల్ ఈ సందర్భంగా తెలిపారు. ఇందువల్ల ప్రజలు ఎన్నో



ప్రయోజనాలు పొందారని చెప్పారు. నరేంద్ర మోదీ కొద్దిమంది వ్యక్తులనే బిలియనీర్లు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది మంది ప్రజలను లక్షాధికారులుగా తయారు చేస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల చేస్తున్న ప్రసంగాలను బట్టి ఆయన 'బెదరిపోతున్నట్లు' కనిపిస్తోందని, ఆయన వేదికపైనే విలపించవచ్చునని రాహుల్ గాంధీ ఆరోపించారు. మోదీ పేదరికం, నిరుద్యోగిత, ధరల పెరుగుదల వంటి కీలక అంశాలను బేఖాతరు చేసి వివిధ పద్ధతుల్లో 'జనందృష్టిని మళ్లిస్తున్నారు' అని కూడా రాహుల్ ఆరోపించారు. 'మోదీ మీ దృష్టిని మళ్లించే యత్నం చేస్తారు. కొన్ని సార్లు ఆయన చైనా, పాకిస్తాన్ గురించి మాట్లాడతారు, కొన్నిసార్లు మిమ్మల్ని కంచాలు కొట్టేలా చేస్తారు, మీ మొబైల్ ఫోన్‌లలో టార్చి లైట్ వెలిగించేలా చేస్తారు' అని ఆయన విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల తొలి విడత తరువాత '400 మించి' సీట్లపై నుంచి ప్రధాని మోడీ దృష్టి మరలిందని కాంగ్రెస్ నాయకులు పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్య చేశారు. కాంగ్రెస్ దేశ సంపదను 'చొరబాటుదారులకు', 'ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి' పంచుతుందని ప్రధాని మోడీ లోక్‌సభ ఎన్నికల రెండవ విడతకు ముందు చెప్పారు.

# హరీష్ రావు డ్రామాలు కట్టిపెట్టు

- -ఇదో కొత్త అగ్గిపెట్టె డ్రామా తప్ప మరోటి కాదు
- -రాజీనామాను స్పీకర్ ఫార్మాట్‌లో ఇవ్వు
- -రుణమాఫీ చేసి తీరుతాం..నీ రాజీనామాను తీసుకుంటాం
- -హరీష్‌రావు సవాల్‌పై ఘాటుగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి

**తరంగాలు-హైదరాబాద్,**

పదేళ్లుగా ఆడిన నాటకాలు రక్తి కట్టాయని, ఇప్పుడు మరో కొత్త నాటకానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తెరతీసారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు. రాజీనామా ఎలా చేయాలో కూడా తెలియకుండా డ్రామాలు ఆడారాని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి శుక్రవారం మాట్లాడుతూ.. హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీలో చిన్న ఎమ్మెల్యే అని, ఆయన స్వేచ్ఛగా అమరవీరుల స్థూపం దగ్గరికి వచ్చారంటే ప్రజాస్వామ్య తెలంగాణ వచ్చినట్లు అర్థమని అన్నారు. హరీష్ రాజీనామా స్పీకర్ ఫార్మాట్ లో లేదని.. అగ్గిపెట్టె నాటకం లాగా ఆయన ఇంకో నాటకానికి తెర లేపారని విమర్శించారు.ఆగస్టు 15వ తేదీలోపు రైతుల రుణమాఫీ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు ఓ గుమాస్తా అని, మాట్లాడాల్సింది ఆయన కాదని, కేసీఆర్ మాట్లాడాలని అన్నారు. హరీష్ రావు వాఖ్యలకు విలువ లేదని.. మేము రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్‌ను రద్దు చేస్తారా? అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. హరీష్ రావు అమరవీరుల స్తూపం వద్దకు రావడంతో అపవిత్రం అయిందన్నారు. కాంగ్రెస్ చేసేదే చెబుతుందని.. చెప్పిందే చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఆగస్టు 15వ తేదీ లోపు ఏకకాలంలో రైతు ఋణమాఫీ చేసి, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని.. మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయనని.. తనకు పదవులు ముఖ్యం కాదని హరీష్ రావు అన్నారు. రైతు రుణమాఫీ, ఇచ్చిన హామీలు చేయకపోతే రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేస్తారా..? ప్రశ్నించారు. ఈ విషయాలపై తాను శుక్రవారం అసెంబ్లీ ముందు ఉన్న అమరుల స్థూపం వద్దకు చర్చకు వస్తానని.. సీఎం రేవంత్ కూడా రావాలని హరీష్ రావు అన్నారు. ఈ క్రమంలో రాజీనామా లేఖ ఎలా ఉంటుందో హరీశ్ కు తెలియదా అని మంత్రి ప్రశ్నించారు. హరీశ్ మాటలు జనం నమ్మడం లేదని బీఆర్ఎస్ హయాంలోనే హరీశ్ మాటలు చెల్లలేదని విమర్శించారు. రుణమాఫీ చేస్తామని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని చెప్పారు. యూపీఏ హయాంలో దేశ వ్యాప్తంగా రుణమాఫీ అయ్యిందని తెలిపారు. పేదలకు ఉపయోగపడాలని ఉపాధి హామీ పథకం తెచ్చారని చెప్పారు. చెప్పిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని అన్నారు. ఆ విషయం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఒప్పుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో హోం మంత్రినే సెక్రటేరియట్ లోకి రానివ్వలేదని ఆరోపించారు హరీశ్ కు దమ్మంటే మెదక్ లో డిపాజిట్ తెచ్చుకోవాలని సూచించారు. కామెన్ సెన్స్ లేకుండా 10 ఏండ్లు పాలించారని విమర్శించారు. కేసీఆర్ ది నోరా మోరా మానసికంగా ఇబ్బందికి గురయ్యి మాట్లాడుతున్నారని విమర్శించారు. దళితులను కేసీఆర్ మోసం చేశారని కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు.

## తెలంగాణలో మండుటెండలు

(మొదటి తరువాయి)

కనిష్ఠంగా 43.01 శాతం పోలింగ్ నమోదైంది. కాగా, అసోంలో 60.32 శాతం, బీహార్‌లో 44.24 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 63.32 శాతం పోలింగ్ నమోదైంది. జమ్మూకశ్మీర్‌లో 57.76 శాతం పోలింగ్ నమోదు కాగా, కర్ణాటకలో 50.93, కేరళలో 51.64 శాతం, మధ్యప్రదేశ్‌లో 46.50 శాతం, మణిపూర్‌లో 68.48 శాతం, రాజస్థాన్‌లో 50.27 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 44.13 శాతం, పశ్చిమబెంగాల్‌లో 60.60 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకూ కొనసాగనుంది. అయితే అప్పటికే క్యూలో ఉన్న వారికి ఓటింగ్ అవకాశం కల్పించారు. లోక్‌సభ ఎన్నికలకు రెండో విడత పోలింగ్ శుక్రవారం కొనసాగింది. కేరళ 20, కర్ణాటక 14, రాజస్థాన్ 13 , ఉత్తర్ ప్రదేశ్ 8,మహారాష్ట్ర 8,మధ్యప్రదేశ్ 7, అస్సాం 5, బీహార్ 5, వెస్ట్ బెంగాల్ 3, ఛత్తీస్ ఘడ్ 3, జమ్మూకశ్మీర్ 1,మణిపూర్ 1,త్రిపుర 1 లోక్ సభ స్థానాలకు ఓటింగ్ కొనసాగింది.. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది. సామాన్య ప్రజలతోపాటు ప్రముఖులు కూడా పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మరోవైపు ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం ఏడు గంటల నుంచే నిప్పుల కుంపటిని తలపిస్తోంది. మండే ఎండను లెక్కచేయని ఓటర్లు క్యూలో నిల్చొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో కేరళలో పోలింగ్ ప్రారంభమైన తర్వాత నలుగురు వ్యక్తులు కుప్పకూలి ప్రాణాలు విడిచారు

## రెండోదశ పోలింగ్ పూర్తి

(మొదటి తరువాయి)

నమోదైంది. జమ్మూకశ్మీర్‌లో 57.76 శాతం పోలింగ్ నమోదు కాగా, కర్ణాటకలో 50.93, కేరళలో 51.64 శాతం, మధ్యప్రదేశ్‌లో 46.50 శాతం, మణిపూర్‌లో 68.48 శాతం, రాజస్థాన్‌లో 50.27 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 44.13 శాతం, పశ్చిమబెంగాల్‌లో 60.60 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకూ కొనసాగనుంది. అయితే అప్పటికే క్యూలో ఉన్న వారికి ఓటింగ్ అవకాశం కల్పించారు. లోక్‌సభ ఎన్నికలకు రెండో విడత పోలింగ్ శుక్రవారం కొనసాగింది. కేరళ 20, కర్ణాటక 14, రాజస్థాన్ 13 , ఉత్తర్ ప్రదేశ్ 8,మహారాష్ట్ర 8,మధ్యప్రదేశ్ 7, అస్సాం 5, బీహార్ 5, వెస్ట్ బెంగాల్ 3, ఛత్తీస్ ఘడ్ 3, జమ్మూకశ్మీర్ 1,మణిపూర్ 1,త్రిపుర 1 లోక్ సభ స్థానాలకు ఓటింగ్ కొనసాగింది.. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది. సామాన్య ప్రజలతోపాటు ప్రముఖులు కూడా పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మరోవైపు ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం ఏడు గంటల నుంచే నిప్పుల కుంపటిని తలపిస్తోంది. మండే ఎండను లెక్కచేయని ఓటర్లు క్యూలో నిల్చొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో కేరళలో పోలింగ్ ప్రారంభమైన తర్వాత నలుగురు వ్యక్తులు కుప్పకూలి ప్రాణాలు విడిచారు. మరణించిన వారిలో ముగ్గురు ఓటర్లు కాగా.. ఒకరు పోలింగ్ ఏజెంట్ ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తాసిల్దార్




పినపాక /తరంగాలు

పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బందికి, ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని పినపాక తాసిల్దార్ సూర్య నారాయణ సూచించారు. శుక్రవారం పినపాక మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం, పోతురెడ్డిపల్లి, జానంపేట పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అక్కడ సౌకర్యాలను పరిశీలించి అనంతరం మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల వద్ద టాయిలెట్లు, విద్యుత్ సౌకర్యంతప్పనిసరిగా ఉండాలన్నారు. దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా ర్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో ఓటు హక్కు ప్రాముఖ్యతపై అనేక అవగాహనకార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, బిఎల్వోలు

# పార్లమెంట్ ఎలక్షన్లకు రెండవ దశ రాండమైజేషన్ పూర్తి

**-ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్**



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని వీడియ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్, పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి. కోల్టే తో కలిసి పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోలింగ్ సిబ్బంది రెండో ర్యాండమైజేషన్ లో అసెంబ్లీ సెగ్మెంట్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1459 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని , వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఓపిఓ లను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు ప్రకారం 20 శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 355 పోలింగ్ కేంద్రాలకు, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 290 పోలింగ్ కేంద్రాలకు, మధిర అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 268 పోలింగ్ కేంద్రాలకు, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 216 పోలింగ్ కేంద్రాలకు, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 294 పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్.ఐ.సి. సాఫ్ట్వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ లు మయాంక్ సింగ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి రాజేశ్వరి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కలెక్టరేట్ ఏవో అరుణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుటుంబ పాలనపై తాండ్ర విసుర్లు

**-భార్యా, తమ్ముడు, కొడుకు దగ్గరి నుంచి వియ్యంకుడి దగ్గర ఆగింది**
**-మన సమస్యలు నాన్ లోకల్ కు ఏమి తెలుస్తుంది**



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

ఢిల్లీ లో తల్లి, కొడుకు, కూతురు మాదిరిగానే ఖమ్మం కాంగ్రెస్ లో కుటుంబ పాలన నడుస్తోందని ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. యథా రాజా తథా ప్రజా అన్నట్లు ఉంది కాంగ్రెస్ వ్యవహారం. ఢిల్లీ లోగానే ఇక్కడి ఉప ముఖ్యమంత్రి తన భార్య కోసం, ఒక మంత్రి తన తమ్ముడి కోసం, మరో మంత్రి తన కొడుకు టికెట్ కోసం పోరాడారు. చివరకు అది ఒక మంత్రి వియ్యంకుడి దగ్గర ఆగింది. మన అభివృద్ధి మన చేతుల్లో ఉండాలా? బైటి నుంచి వచ్చిన వ్యక్తి చేతిలో పెట్టాలా? ఇది లోకల్ కు నాన్ లోకల్ కు జరిగే యుద్ధమా?," అని శుక్రవారం సాయంత్రం కొత్తగూడెంలోని లక్ష్మీదేవిపల్లి లో జరిగిన ఎన్నికల ర్యాలీ లో అన్నారు. తాను ఈ ప్రాంతంలో పుట్టి, పెరిగి, చదివిన వ్యక్తినని, ఇక్కడే తన పొలాలు, స్నేహితులు ఉన్నారని ఆయన చెప్పారు. మన సమస్యలు మనకు తెలుస్తాయా? ఎక్కడి నుంచో వచ్చిన వారికి తెలుస్తాయా? మన సమస్యలు మనమే పరిష్కరించుకుందాం, అని వినోద్ రావు అన్నారు. తనకు ఓటువేస్తే నరేంద్ర మోడీ కి ఓటు వేసినట్లే అన్నారు. దేశంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుంటే, మన ఖమ్మం ఏమి పాపం చేసిందని అయన ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం రెండు లక్షల రుణమాఫీ, నాలుగు వేల పెన్షన్ పెంపు లాంటి మాయమాటలు చెప్పి, ఓట్లు వేయించుకున్న తర్వాత మాట మారుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ హామీలపై ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయిందని అన్నారు. మన ప్రాతానికి కొత్త ఆసుపత్రులు, విద్యా సంస్థలు, కొత్త పరిశ్రమలు వచ్చి యువతకు ఉద్యోగాలు రావాలంటే బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలతో అన్ని వర్గాల ప్రయోజనం జరిగిందని బీజేపీ భద్రాద్రి-కొత్తగూడెం అధ్యక్షుడు రంగా కిరణ్ అన్నారు. ఈ రోడ్ షో లో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాస్, ఖమ్మం నియోజకవర్గ ఇంచార్జ్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు, సీనియర్ నాయకుడు జీవీకే మనోహర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నిన్ను మంత్రిని చేసిన చరిత్ర కాంగ్రెస్ ది

**-హరీశ్ రావుకు కాంగ్రెస్ నేత బండి సుధాకర్ గౌడ్ హితవు..**




తరంగాలు ప్రతినిధి/ హైదరాబాద్

అప్పటికి నువ్వు ఎమ్మెల్యే కాకున్నా కూడా నిన్ను మంత్రిని చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని హరీష్ రావు గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ హితవు పలికారు. గతాన్ని అప్పుడే మరిచిపోయావా హరీశ్? అని ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో తెలంగాణ యువతను రెచ్చగొట్టేందుకు మీద పెట్రోల్ పోసుకొని, అగ్గిపెట్టె మరిచిపోయిన చరిత్ర హరీశ్ రావుది అని దుయ్యబట్టారు. టీఆర్ఎస్ నాయకులు రెచ్చగొట్టడంతోనే 1200 మంది అమరులయ్యారని, అందులో కేవలం 400 మందిని మాత్రమే ఆదుకొని, మిగతా 800 మందిని విస్మరించిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని బండి సుధాకర్ విమర్శించారు. అమరుల త్యాగాల పునాదుల మీద రాజ్యమేలి రాక్షసానందం పొందిన మీకు అమరవీరుల స్థూపం వద్ద రాజీనామా డ్రామాలాడే నైతిక హక్కు లేదని బండి హెచ్చరించ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ 17 వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ తో తెలంగాణ ఏర్పాటు చేస్తే, బంధుప్రీతితో కొత్త రాష్ట్రాన్ని దోచుకొని అప్పుల కుప్పగా చేసింది కల్వకుంట్ల కుటుంబం కాదా? అని బండి సుధాకర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు రుణమాఫీ విషయంలో బద్నాం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు రెఫరెండం అని సీఎం రేవంత్ రెడ్డి ధైర్యంగా చెప్పారు, బీఆర్ఎస్ గెలవకపోతే మీ పార్టీని రద్దు చేసుకుంటారా? అని ప్రశ్నించారు. ఏదేమైనా సీఎం రేవంత్ రెడ్డి పంద్రాగస్టు నాటికి రుణమాఫీ అమలు చేసి తీరుతారని అన్నారు. హరీశ్ రావు, ఇతర బీఆర్ఎస్ నాయకులు చౌకబారు ప్రయత్నాలు మాని, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బండి సుధాకర్ గౌడ్ హితవు పలికారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకు ఈ నియమాలు పాటించాలి

**- ఎంపీఓ వెంకటేశ్వరరావు**



పినపాక /తరంగాలు

ప్రజలకు పూర్తిస్థాయిలో స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, నీటికి కచ్చితంగా క్లోరినేషన్ చేయాలని మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులకు పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు సూచించారు. శుక్రవారం మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజలకు మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహకులు స్వచ్ఛమైన నీటి నిబంధనలు పాటించాకే సరఫరా చేయాలని సూచించారు. గ్రామపంచాయతీలలో చలివేంద్రాలకు సైతం స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో సెక్రటరీ జైపాల్ రెడ్డి, మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు పాల్గొన్నారు

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు



పినపాక /తరంగాలు

బూర్గంపాడు మండల పరిధిలోని గ్రామాలలో గురువారం ఎక్సైజ్ శాఖ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. గుడుంబా స్థావరాలపై దాడులు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సారపాక గ్రామంలోని ఆటో స్టాండ్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను విచారించారు. వారి వద్ద నుండి సుమారు 30 లీటర్ల గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా బూర్గంపాడు పరిసర ప్రాంతాల్లో సుమారు 25 లీటర్ల గుడుంబాను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా స్థావరాలలో నాటు సారాను తయారు చేసేందుకు సిద్ధం చేసి ఉంచిన సుమారు 800 లీటర్ల బెల్లం ఊటను ఎక్సైజ్ అధికారులు గుర్తించి, ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ముగ్గురు నిందితులపై కేసు నమోదు నమోదు చేసినట్లు ఎస్సై అల్లూరి సీతారామరాజు తెలిపారు. పదిమంది వ్యక్తులను బైండోవర్ చేసినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై అల్లూరి సీతారామరాజు మాట్లాడుతూ%ో% గుడుంబా తయారీ, విక్రయాలకు పాల్పడితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని ఆయన అన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# వాహన తనిఖీల్లో పట్టుబడ్డ నగదు






పినపాక /తరంగాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుండి శనివారం సాయంత్రం 5 గంటల వరకు నిరంతరం వాహన తనిఖీలలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో హనుమాన్ టెంపుల్ ఏరియా మరియు అంబేద్కర్ సెంటర్ నందు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తుల నుండి ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తున్నటువంటి 4 లక్షల రూపాయలను మణుగూరు సిఐ సతీష్ కుమార్ ఎస్సై రాజేష్ వారి సిబ్బందితో పట్టుకోవడం జరిగింది అట్టి వ్యక్తుల నుండి స్వాధీనం చేసుకున్న డబ్బులను ఎఫ్ ఎస్ టి టీం వారికి అప్పగించడమైనది

## మంత్రి పొంగులేటి తో కలిసి రఘురాం రెడ్డి పర్యటన



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ముమ్మరంగా పర్యటించారు. పోలిశెట్టి గూడెంలో కోదండ శ్రీ రామాలయం, రాంక్యాతండాలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాణ ప్రతిష్ట వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. హరిత గార్డెన్స్ లో కైకొండాయి గూడెం కు చెందిన నాగటి ఉపేందర్ కుమార్తె వివాహానికి హాజరై దీవించారు. శ్రీ లక్ష్మీ చంద్ర గార్డెన్స్ లో కొత్తకొండ కొండల్ రావు కుమార్తె, లక్ష్మీ గార్డెన్స్ లో గుండా దామోదర్ రెడ్డి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దానవాయిగూడెంలో చిన్నారి శుభకార్యానికి వెళ్లి దీవించారు.

## 50 లక్షల వ్యయంతో శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఫంక్షన్ హాల్ శంకుస్థాపన

**- గ్రామం అభివృద్దే లక్ష్యం- మిర్యాల రామ్మూర్తి బ్రదర్స్, పైడిమర్రి కేశవులు -దాతలకు చిరు సన్మానం-దేవాలయ చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు**





**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి**

శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఫంక్షన్ హాల్ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన మిర్యాల.రామ్మూర్తి బ్రదర్స్, పైడిమర్రి కేశవులు లు కలిసి గ్రామం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఎకరం 10 గుంటల భూమిని కొనుగోలు చేసి 50 లక్షల వ్యాయామంతో ఫంక్షన్ హాల్ కట్టించడానికి శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణ సమీపంలో వేద పండితులచే భూమి పూజ కార్యక్రమం శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చేటటువంటి శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి టెంపుల్ సమీపంలో గ్రామానికి నలుమూలల నుండి ప్రజలు దేవాలయానికి వచ్చి వివాహాలు చేసుకోవడం జరుగుతుంది. వారికి తగిన సదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో భక్తులు ఇబ్బంది పడకుండా, గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా ఫంక్షన్ హాల్ శంకుస్థాపన చేశారు. వీరు గతంలో కూడా గ్రామంలోని యువకులు ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు సాధించాలని ఉద్దేశంతో గ్రంథాలయానికి 2 గుంటల భూమిని బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఆమనగల్లు గ్రామాన్ని అభివృద్ధి చెందాలని 50 లక్షల వ్యాయంతో ఫంక్షన్ హాల్ కట్టిస్తానని ముందుకు వచ్చిన మిర్యాల రామ్మూర్తి బ్రదర్స్, పైడిమర్రి కేశవులు వారి కుటుంబాలకు రామలింగేశ్వర స్వామి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేసి గ్రామ అభివృద్ధి కి సహకరించాలని దాతలకు శాలువాతో తాళ్ల వెంకటేశ్వర్లు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వల్లంపట్ల అబ్రహం,మిర్యాల బిక్షమయ్య, కర్నూరం లక్ష్మీనరసింహ వల్లంపట్ల కోటయ్య,పిల్లల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్,వార్డ్ మెంబర్ మెరుగు జాని,పెరుమళ్ళ నగేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పిల్లల సందీప్ నాయుడు,పత్తిపాటి వినయ్,గంట కృష్ణయ్య, దేవాలయ కమిటీ సభ్యులు అవిరేడ్ల సతీష్, కొండ వెంకన్న, జోజి, వాకిటి బిక్షం, ముత్యాల యుగంధర్, వల్లంపట్ల వెంకన్న,కోల పాపయ్య, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ పాలన, డబ్బు సంచుల కాంగ్రెస్ కు ఈ ఎన్నికలు గుణపాఠం కావాలి

**-మళ్ళీ మోడీ నే ప్రధాని డా. కళ్యాణ్ నాయక్**





**తరంగాలు //ఖమ్మం టౌన్ //**

కుటుంబ పాలనకు మారుపేరుగా మారి, ఎన్నికలప్పుడు డబ్బు సంచులతో ఓటర్లను మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ పిలుపునిచ్చారు. మోడీ ని మూడో సారి ప్రధానిగా చేయాలనీ, విద్యావంతుడు, సేవాతత్పరుడు అయిన తాండ్ర వినోద్ రావును ఖమ్మం ప్రతినిధిగా పార్లమెంట్ కు పంపాలని కోరారు. బీజేపీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయం ఆవరణలో శుక్రవారం జరిగిన గిరిజన మోర్చా సమ్మేళనానికి డా. కళ్యాణ్ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ , కమ్యునిస్ట్ , టీ ఆర్ ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని, ఈ సారి భారతీయ జనతా పార్టీ కి అవకాశం ఇవ్వాలని కోరారు. ఖమ్మంలో తాండ్ర వినోద్ రావుని గెలిపించి నరేంద్ర మోడీ కి కానుకగా ఇవ్వాలని కోరారు. ఖమ్మంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, భట్టి విక్రమార్క, నామా నాగేశ్వర రావు కుటుంబాల ఆధిపత్యం సాగుతోందని తెలిపారు. కుటుంబపాలన సాగించే పార్టీలకి దూరంగా ఉండాలని అయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డబ్బుసంచులతో వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థికి గుణపాఠం చెప్పాలని సూచించారు. ఆచరణ సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలని మోసం చేస్తోందని అన్నారు. సమ్మేళనానికి అధ్యక్షత వహించిన జిల్లా గిరిజన మోర్చా అధక్షుడు రవి రాథోడ్ మాట్లాడుతూ- భారతీయ జనతా పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించి ఓటు అర్థించాలని చెప్పారు. ఇవి నరేంద్ర మోడీ కి , రాహుల్ గాంధీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్ నాయక్ చెప్పారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో గిరిజనులు ఆత్మ గౌరవం తో జీవిస్తున్నారని, మారుమూల గ్రామంలో జన్మించిన ద్రౌపది ముర్ము ని దేశ ప్రథమ పౌరురాలిగా చేసిన ఘనత మోడీ కి దక్కుతుందని అన్నారు. నిజాయితీ , సేవా దృక్పథం కలిగి ఎన్నో స్వచ్ఛందసంస్థల ద్వారా వేలాది మంది గిరిజన యువతకి సహకరించిన ఘనత తాండ్ర వినోద్ రావు కి దక్కుతుందని వక్తలు కొనియాడారు. భద్రాద్రి-కొత్తగూడెం పర్యటనలో ఉన్న అభ్యర్థి వినోద్ రావు ప్రతినిధిగా సమ్మేళనంలో పాల్గొన్న వినీత్ మాట్లాడుతూ-నాయకులు, కార్యకర్తలు వచ్చే 15 రోజులు శ్రమిస్తే, విజయం ఖాయమై వచ్చే ఐదేళ్లలో అనేక పదవులు వారిని వరిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డ అరుణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్యా శ్రీనూ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవి కుమార్, శ్యామ్ రాథోడ్, నాయకులు మోహన్ నాయక్, గుగులోతు నాగేశ్వర రావు, అట్యా నాయక్, కల్తీ రాం ప్రసాద్, భాన్య నాయక్, అజ్మీరా కిషన్ నాయక్ తదితరులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు.

## మాజీ సీఎం ను కలిసిన నల్గొండ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు నాగభూషణం



**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బంగారు తెలంగాణ నిర్మాత ఉక్కు గుండె కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నల్లగొండ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడిగా మరిన్ని సేవలు చేయాలని కొనియాడారు ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని సోషల్ మీడియాలో చురుకుగా పాల్గొని ఉద్యమంలో పాల్గొన్న నన్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ మాజీ మంత్రి వర్యులు జగదీష్ రెడ్డి మా అభిమాన నాయకుడు మాజీ ఎమ్మెల్యే భాస్కరరావుతో నాగభూషణంనల్లగంతుల మిర్యాలగూడ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమ నాయకులు బిఆర్ఎస్ సోషల్ మీడియా నల్లగొండ జిల్లా అద్యక్షులు

## ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద గల చెక్పోస్ట్ ను ఆకస్మికంగా సందర్శించిన

**తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //**



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ చెక్పోస్ట్ వద్ద విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేసిన ఎస్పీ ఓటర్లను ప్రభావితం చేసే విధంగా అక్రమంగా నగదు,మద్యం రవాణాను అరికట్టడానికి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించిన ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

## 299వ రోజు అన్నదానం

**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణం , హనుమకొండ జిల్లాకు చెందిన వంగర రాజు - ప్రియాంక దంపతుల కూతురు వంగర అక్షర పుట్టినరోజు సందర్భంగా వంగర రాజు - ప్రియాంక దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 299వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంగర రాజు - ప్రియాంక , వంగర వర్షిత్ , వంగర అక్షర , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వీ , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



## కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో కులాంతర,మతాంతర వివాహం



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

వరంగల్ జిల్లాలోని సుందరయ్య గ్రామం నివాసులు అయిన ఎండి ఇమ్రాన్,అనూష.. ఇరువురు తల్లిదండ్రులను ఒప్పించి కులాంతర,మతాంతర వివాహం చేసుకోవడం జరిగింది.ఈ యొక్క వివాహానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం...(కే వి పి ఎస్) హనుమకొండ జిల్లా కమిటీ,కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద సంపత్,కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తోపాటు అనేక రకాల మహాత్మ జ్యోతిరావు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,పూలే సావిత్రి పేరియర్ రామస్వామి భగత్ సింగ్ మహనీయుల ఆదర్శాలని ముందుకు తీసుకెళ్లడం కోసం ఈ యొక్క వివాహాన్ని అందరు,కుల మత పెద్దమనుషుల సమక్షంలో అంబేద్కర్ వాదుల సమక్షంలో భారత రాజ్యాంగంలో కల్పించిన స్వేచ్ఛ ,సమానత్వం, సౌభృతత్వం, మనుషులందరూ ఒక్కటే ఎందుకంటే ప్రతి మనిషికి తోడు లేనిది ఈ సమాజంలో ప్రతి ఒక్క మనిషి యొక్క జీవిత గమనం అనేది కొనసాగడం చాలా కష్టమైనది అలాంటప్పుడు వివాహం చేసుకోవడానికి కులం మతం ఎందుకు... కులం అడ్డుగోడల నిలుస్తుందని నిరూపించారు.ఈ యువతి యువకుడు అందుకోసమే ప్రజలందరూ ఎలాంటి కులం మతం ప్రాంతీయతత్వం భేదం లేకుండా మనిషి,మనిషి పట్ల గౌరవం ,ఆత్మగౌరవం, సమానత్వం, తో ఎలాంటి కుల వివక్ష ఉండకుండా. ముందుకు సాగాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకొస్తే... అనాదికాలంలో ఉన్న పరిస్థితులు ప్రజలు కులం, మతం ,ప్రాంతం, బేదంతో అనేక రకాల గొడవలు సృష్టించడం జరుగుతుంది.కాబట్టి అందరూ సొసైటీలో ఉన్న విషయాలని అవగాహన పరచుకొని చేయూతనివ్వాలని అని కే వి పి ఎస్ జిల్లా కమిటీ కోరుతుంది.

# భారీ మెజారిటీతో సోనియమ్మ కు కానుకిద్దాం

-మంత్రి పొంగులేటి






తరంగాలు ఖమ్మం జిల్లా : అశ్వారావుపేట

కాంగ్రెస్ పార్టీ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించి.. సోనియమ్మ కు కానుక అందజేద్దాం అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి దమ్మపేట మండలం ముష్టిబండ వద్ద ఏర్పాటు చేసిన అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం లో మాట్లాడారు. ఉత్కంఠ తర్వాత టికెట్ ను అధిష్టానం పరిపరి విధాల ఆలోచించి అభ్యర్థిని ఎంపిక చేసిందని తెలిపారు. అన్ని నియోజక వర్గాల్లో ముగిశాక మండల స్థాయిలో కూడా కీలక సమావేశాలు పెడతామని అన్నారు. దేశ సమైక్యత కోసం, రాహుల్ గాంధీనీ ప్రధాని చేసేందుకు..తెలంగాణ లోని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుందాం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి కే సీ ఆర్ కు వాత పెట్టారని, లోక్ స ఎన్నికల్లో నూ అదే గతి పడుతుందని ఎద్దేవా చేశారు.రఘు రాం రెడ్డి కోసం అంతా శ్రమించాలని కోరారు. రఘు రాం రెడ్డి కుటుంబానిది సేవా గుణం..: తుమ్మల రామ సహాయం రఘు రాం రెడ్డి తండ్రి సురేందర్ రెడ్డి గతంలో నాలుగు సార్లు ఎం పీ గా, నాలుగు సార్లు ఎమ్మెల్యే గా ఎంతో సేవ చేశారని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలకు తనవంతుగా సేవ చేసేందుకే పోటీ చేస్తున్నారని తెలిపారు. నేను ఔటర్ కాదు..లోకల్: రఘురాం రెడ్డి కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి మాట్లాడుతూ.. తనది కూసుమంచి మండలం చేగొమ్మ స్వగ్రామం అని, రాజకీయ ప్రత్యర్థులు అంటున్నట్లు ఔటర్ కాదు అని..నేను లోకల్ అని తెలిపారు. ప్రజా సేవకే ఈ జీవితం అంకితం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర నాయకులు మువ్వా విజయ్ బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు, జెడ్పీ టీసీలు, ఎంపీ టీసీ లు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పని చేసే ఇంట్లో చోరీ


-ఓ పని మనిషి నిర్వాకం
-650 గ్రాముల బంగారం అపహరణ
-ముగ్గురు నిందితుల అరెస్టు
-రూ.38 లక్షల బంగారం,కారు స్వాధీనం
-వివరాలు వెల్లడించిన వరంగల్ సీపీ






తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

ప్రియుడు,అక్కతో కలిసి యజమాని ఇంటికి కన్నం వేసింది ఓ పనిమనిషి తాను పనిచేస్తున్న యజమాని ఇంట్లోనే చోరీకి పాల్పడింది.ఈ కేసులో ముగ్గురు నిందితులను సుబేదారి పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు.నిందితుల నుంచి సుమారు రూ.38 లక్షల విలువైన 470 గ్రాముల బంగారం ఆభరణాలతో పాటు ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన ముగ్గురిలో కత్రీ కళ్యాణి ఏ తునిగర్ కళ (పనిమనిషి ), ఆటో డ్రైవర్ మూడు చంటి, మౌర్య సునీత ఉన్నారు. సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ మండలం బిల్యానాయక్ తండాకు చెందిన కళ్యాణి ప్రస్తుతం వరంగల్ లోని రంగశాయిపేటలో ఉంటుంది. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని మూడు తండాకు చెందిన మూడు చంటి ప్రస్తుతం హనుమకొండ దీనదయాళ్ నగర్ లో ఉంటున్నాడు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని అవుసలతండాకు చెందిన సునీత కూలీ. ఈ ముగ్గురి అరెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. నిందితుల్లో ఒకరైన కత్రి కళ్యాణి ఏ తునిగర్ కళ, హనుమకొండ లోని సంతోష్ నగర్ లో నివాసం ఉంటున్న డాక్టర్ కీసర విక్రమ్ రెడ్డి ఇంట్లో గత కొంత కాలంగా పని మనిషి గా పని చేస్తున్నది. ఇదే సమయంలో నిందితురాలు తన యజమాని ఇంట్లో పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలను ఉన్నట్లుగా గుర్తించింది. తన యజమాని ఇంట్లో బంగారాన్ని చోరీ చేయడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించి జల్సా జీవితాన్ని గడపాలనే ఆశ కలిగింది కళ్యాణికి. దీంతో నిందితురాలు మిగితా నిందితులైన తన ప్రియుడు మూడు చంటి, అక్క సునీతతో కలిసి తన యజమాని ఇంట్లో సుమారు 650 గ్రాముల బంగారం ఆభరణాలను నాలుగు దఫాలుగా చోరీ చేసింది. చోరీ చేసిన బంగారంలో నుంచి నిందితులు కొంత బంగారాన్ని అమ్మి ఒక కారును కొనుగోలు చేశారు. పోలీసులకు ఫిర్యాదు తన ఇంటిలో బంగారం ఆభరణాలు చోరీ అయినట్లుగా ఇంటి యజమాని సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితులను గుర్తించారు. శుక్రవారం ఉదయం సుబేదారి ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి తన సిబ్బందితో కలిసి సుబేదారిలోని ఫారెస్ట్ కార్యాలయం ప్రాంతంలో వాహన తనిఖీలు



నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా వస్తున్న కారును పోలీసులు తనిఖీ చేశారు. కారులో నిందితులను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు డాక్టర్ విక్రమ్ రెడ్డి ఇంట్లో తాము పాల్పడిన చోరిని అంగీకరించారు.ఈ నిందితులను పట్టుకొని చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారి, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, సుబేదారి ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, ఏఎస్సై రాజయ్య, కానిస్టేబుళ్లు సత్యనారాయణ, అలీ, ప్రభాకర్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ ఝా అభినందించారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



తరంగాలు ప్రతినిధి/రాయపర్తి

రాయపర్తి మండలం వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు చెందిన పలు వివాహ వేడుకలకు రాష్ట్ర మాజీ ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన సంకినేని మల్లయ్య కూతురు వివాహం వి ఆర్ గార్డెన్స్ లో, రాయపర్తి మండల కేంద్రానికి చెందిన ముద్రబోయిన కొమురయ్య కూతురి వివాహం, తీర్మాలయాపల్లి గ్రామానికి చెందిన దొంతరబోయిన రాజయ్య కుమారుడు వివాహం వర్ధన్నపేట ఏ బి ఎస్ ఫంక్షన్ హాల్లో ,రాగన్నగూడెం గ్రామంలో బాలాగోని కుమారస్వామి కుమారుడి వివాహ వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో రాయపర్తి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నేతలు

తరంగాలు ప్రతినిధి/ హైదరాబాద్




గాంధీభవన్ లో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి సమక్షంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఆస్పిరెంట్ అభ్యర్థి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వర్దన్నపేట నియోజకవర్గ కేంద్రానికి చెందిన చీటూరి అశోక్ కుమార్, వర్దన్నపేట పట్టణ బిజెపి అధ్యక్షులు చీటూరి రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్, వర్దన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

# ఓటింగ్ శాతం పెంచేలా కృషి చేయాలి

తరంగాలు-జడ్చర్ల

శుక్రవారం నాడు జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా సిబ్బంది కి "జిల్లా స్వీప్" కార్యక్రమాల్లో భాగంగా ఓటింగ్ శాతం పెంచడానికి ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పాత బజార్ హనుమాన్ మందిరం వద్ద మున్సిపల్ కమీషనర్ రాజయ్య అధ్యక్షతన మెప్మా సిబ్బందికి సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. స్వీప్ నోడల్ అధికారి ఓటరు చైతన్యం కొరకు రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు చేపడుతోందని, అందులో భాగంగా మెప్మా సిబ్బంది తప్పక తమ తమ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచడం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రాజయ్య గారు మాట్లాడుతూ ఒక్క ఓటు కూడా వ్యర్థం కాకుండా అందరూ ఓటింగ్ లో పాల్గొనాలని అన్నారు. 18 సం. దాటిన ప్రతీ ఓటరు




తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి కృషి చేయాలని అన్నారు. వికలాంగులు, సీనియర్ సిటిజన్ల కొరకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి స్వీప్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో పలు నినాదాలిచ్చారు.

# బిజెపి, బిఆర్ఎస్ ను ఓడించాలి

**-ఇండియా కూటమి అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలి....**
**-సిపిఎం ఐనవోలు మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య ..**



తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట
మతతత్వ బిజెపిని,అవినీతి టిఆర్ఎస్ లను ఓడించి ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరుతూ ఈనెల 30న హంటర్ రోడ్ లోని డి కన్వెన్షన్ హాల్ లో వరంగల్ పార్లమెంటు స్థాయి విస్తృత సమావేశం ఉదయం 10 గంటలకు జరుగుతుంది. దీనికి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య హాజరవుతున్నారని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం ఐనవోలు మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ముందుకు సాగుతూ ముస్లిం, మైనార్టీ, క్రిస్టియన్స్ పైన దళిత పేదల పైన హత్యలు ,హత్యాచారాలు చేస్తూ దేశంలోని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ పాలన సాగిస్తుందని అన్నారు. కాజీపేట లోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వ్యాగన్ పరిశ్రమను ఏర్పాటు చేస్తే అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఉండేవి అలా చేయకుండా ఈ పరిశ్రమను గుజరాత్ కు తీసుక పోయారని అలాంటి వారికి వరంగల్ జిల్లాలో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి లేదని అన్నారు. గతంలో టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ భూ బకాసురుడుగా మారారని ఇలాంటివారు ప్రజలకు ఎలా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. గతంలో ప్రజా ప్రతినిధులు అయినవోలు మండలాన్ని అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు. కనీసం ప్రభుత్వ కార్యాలయాలైన పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో ,ఎంపీడీవో ,ఎంఈఓ కార్యాలయాలు నిర్మించడంలో విఫలమయ్యారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిజెపి,టిఆర్ఎస్ లను ఓడించి ఇండియాకూటమి అభ్యర్థి అయిన కడియం కావ్యనులి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు కోరారు.

## కన్మనూరులో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్యే

**-పెద్దమందడి మండలం, కన్మనూర్ గ్రామంలో శుక్రవారం ప్రతిష్టించిన**



తరంగాలు-వనపర్తి
11 అడుగుల అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేతో వేద పండితులు సురేష్ అయ్యగారు ప్రత్యేక పూజకార్యక్రమాలు చేయించారు. అనంతరం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో సైతం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, గట్ల ఖానాపురం ఎంపీటీసీ దామోదర్, వెల్టూర్ ప్రస్తుతం మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, నాయకులు సత్యశీల రెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ వెంకటేష్ , వివేక్, రవి, కన్మనూర్ గ్రామ అగ్గి రాముడుయాదవ్, భరత్, సురేష్ కురుమూర్తి చిలుకటోన్ పల్లి డీలర్ శ్రీనివాసులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బైకులు ఢీకొని ముగ్గురు దుర్మరణం




తరంగాలు-కుమ్రంభీం ఆసిఫాబాద్,
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రెండు బైకులు ఢీకకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందారు. ఈ విషాదకర సంఘటన బెజ్జూరు మండలం పోతేపల్లి వద్ద చోటు చేసుకుంది. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతులు మహేష్, వెంగల్‌రావు, నర్సింహగా గుర్తించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఒకేసారి ముగ్గురు వ్యక్తులు మరణించడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. కాగా, వేగంగా బైకులు నడపడం వల్లే ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తున్నది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి జూపల్లి



తరంగాలు-కొల్లాపూర్
కొల్లాపూర్ పట్టణంతో పాటుగా నియోజకవర్గంలోని పుల్గర్ చర్ల, వీపనగండ్ల,పెద్ద దగడ,గోపాల్ దీన్నే మరియు కొప్పునూర్ గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలలో రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలంలో స్థానిక శాసనసభ్యుడు చిక్కుడు వంశీకృష్ణ ఆహ్వానం మేరకు రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు మరియు నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవి తో కలిసి వారి సోదరుని కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పలు శుభకార్యాల్లో పున్నరెడ్డి



తరంగాలు-కుత్బుల్లాపూర్
కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో వివిధ శుభకార్యాలలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి వీరితోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# జిల్లా లో పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ పూర్తి.

**-జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా.**






తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //
జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు . శు క్రవారం ఐ డి ఓ సి వీడియో కాన్ఫరెన్స్ సమావేశమందిరం లో ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రామ్ కుమార్ గోపాల్ ఐ ఆర్ ఎస్ తో కలిసి ఎన్ఐసి వారు రూపొందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్లైన్ లో పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ జిల్లాలో కొత్తగూడెం , ఇల్లందు, పినపాక, భద్రాచలం మరియు అశ్వరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 962 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,9 ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్ల ప్రపోజల్ నిమిత్తం రాష్ట్ర ఎన్నికల అధికారి గారికి పంపడం జరిగినది. రెండవ రాండమైజేషన్ ప్రక్రియలో భాగంగా1162 ప్రిసైడింగ్ అధికారులు,1162 సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 2324 ఓపిఓలు ను కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ఈ సమావేశంలో ఎలక్షన్స్ సూపరెంట్ ధారా ప్రసాద్, ఎన్ఐసి డిఐఓ సుశీల్ కుమార్, డిఎల్ఎంటి పి .సాయి కృష్ణ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అమెరికాలో భారత సంతతి వ్యక్తిని కాల్చిచంపిన పోలీసులు..?





తరంగాలు-శాన్ అంటోనియో,
అమెరికాలో మరో భారత సంతతి వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. శాన్ అంటోనియోలో భారత సంతతికి చెందిన ఓ వ్యక్తిని అమెరికా పోలీసులు కాల్చి చంపారు. ఓ కేసులో అనుమానితుడిగా ఉన్న ఆ వ్యక్తిని యూఎస్ పోలీసులు తుపాకీతో కాల్చిచంపారు. అమెరికాలోని శాన్ అంటోనియోలో ఈ ఘటన జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్ కు చెందిన సచిన్ సాహు అనే 42 ఏళ్ల వ్యక్తిని అమెరికా పోలీసులు కాల్చిచంపారు. ఓ మహిళను కారుతో ఢీకొట్టిన కేసులో అనుమానితుడిగా ఉన్న సాహును అరెస్ట్ చేయడానికి వచ్చిన ఇద్దరు పోలీసులు అధికారులను.. అతను కారుతో గుద్ది చంపడానికి ప్రయత్నించగా పోలీసులు అతనిపై కాల్పులు జరిపారు. అయితే ఆ కాల్పుల్లో సచిన్ అక్కడికక్కడే మృతి చెందినట్లు యూఎస్ పోలీసులు వెల్లడించారు. యూఎస్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శాన్ అంటోనియో పోలీసులకు ఈ నెల 21న ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. చెవియట్ హైట్స్ ప్రాంతంలోని ఓ ఇంటివద్ద గుర్తు తెలియని వ్యక్తి మారణాయుధంతో సంచరిస్తున్నాడంటూ పోలీసులకు వెల్లడించాడు. దీంతో పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. పోలీసులు అక్కడికి వెళ్లేసరికి కారుతో ఢీకొట్టడంతో ఓ 51 ఏళ్ల మహిళ గాయాలతో వారికి కనిపించింది. అయితే ఈ ప్రమాదం కేసులో పోలీసులు సచిన్ సాహును అనుమానితుడిగా గుర్తించారు. దీంతో అతనిపై అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. అక్కడి నుంచి పరారైన సాహు.. కొన్ని గంటల తర్వాత ప్రమాదం జరిగిని ప్రాంతానికి మరలా వచ్చినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు హుటాహుటిని అక్కడికి చేరుకున్నారు. సాహును అరెస్ట్ చేసేందుకు ఇద్దరు పోలీసులు వెళ్లగా.. వారిని కూడా కారుతో ఢీకొట్టి చంపడానికి సాహు ప్రయత్నించాడు. దీంతో ఓ పోలీసు అధికారి తన తుపాకీతో సాహుపై కాల్పులు జరిపగా.. అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సాహు కారుతో ఢీకొట్టిన మహిళ అతని రూమ్ మేట్ అని పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం బాధితురాలి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అయితే గత పదేళ్లుగా సాహ్ బైపోలార్ డిజాస్టర్ తో బాధపడుతున్నట్లు అతని మాజీ భార్య లీ గోల్డ్ స్టీన్ పోలీసులతో వెల్లడించారు. ఈ ఘటనపై మరింత లోతుగా విచారణ జరుపుతున్నట్లు అమెరికా పోలీసులు వెల్లడించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు కచ్చితంగా నమోదు చేయాలి

## -నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సౌరభ్



**తరంగాలు-వనపర్తి**

పార్లమెంట్ ఎన్నికల లో అభ్యర్థుల ఖర్చుల పై డేగ కన్ను పెట్టీ ఉంచాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సౌరభ్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం వనపర్తి జిల్లా ఐ.డి. ఒ.సి లో ఏర్పాటు చేసిన సమీకృత కంట్రోల్ రూమ్, వ్యయ మదింపు అధికారి ఛాంబర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరింగ్ కమిటీ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి పరిశీలించారు. సి. విజిల్ యాప్ ద్వారా వచ్చివ ఫిర్యాదులు, 1950 ద్వారా వచ్చిన ఫిర్యాదులు వాటిని పరిష్కరించిన నివేదికలు పరిశీలించారు. జిల్లాలో పనిచేస్తున్న ఎఫ్.ఎస్ టి, ఎస్.ఎస్.టి బృందాల పనితీరు, ఇప్పటి వరకు జప్తు చేసిన వివరాలు , వీడియో పరిశీలకుల నివేదికను పరిశీలించారు. అభ్యర్థులు, పార్టీ తరపున ప్రచార నిమిత్తం సభలు, సమావేశాలు, ర్యాలిలలో ఉపయోగించిన వస్తువులు వాటి ఖర్చు వివరాలను పరిశీలించారు . మీడియా ద్వారా చేస్తున్న ప్రచారం, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా ద్వారా చేస్తున్న ప్రచారం వాటి ఖర్చు వివరాలను అడిగి తెలుసులుకున్నారు. అన్ని బృందాలు సమన్వయంతో పనిచేస్తూ అభ్యర్థులు ఆయా మార్గాల ద్వారా చేస్తున్న ప్రచార వివరాలు ఎప్పటి కప్పుడు తెలుసుకొని ఖర్చులను పక్కగా వారి ఖాతాలో జమ చేయాలని సూచించార జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఆయా అభ్యర్థులు, పార్టీలు, స్టార్ క్యాంపేనర్ల ద్వారా చేస్తున్న ప్రచారం పై పూర్తి స్థాయిలో నిఘా పెట్టడం జరిగిందన్నారు. వారు వాడుతున్న వాహనాలు, ఇతర ప్రచార సామాగ్రి నీ వీడియో తీయించి ప్రచారానికి సంబంధించిన ప్రతి ఖర్చును ఎన్నికల వ్యయంగా నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. సమీకృత కంట్రోల్ రూం ద్వారా ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి బృందాలను పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నట్లు వ్యయ పరిశీలకులను విశదీకరించా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ఎ. ఒ భాను ప్రకాష్ , సి. సెక్షన్ తహశీల్దార్ కిషన్ నాయక్, తదితరులు ఎన్నికల వ్యయ పరిశీలకుల వెంట ఉన్నారు.

# నేగాళ్లతో దోస్తానా..పార్టీల్లో చిందులు

## -మంగళహాట్ డిఐపై కమిషనర్ వేటు



**తరంగాలు - హైదరాబాద్,**

నేరగాళ్లతో దోస్తీ చేసి, వారికి అండగా నిలవడమే కాకుండా, బర్త్‌డే పార్టీలో వారితో కలిసి చిందులేసిన మంగళ్‌హట పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డిపై వేటు పడింది. నేరస్థులతో కలిసి బర్త్‌డే పార్టీలో పాల్గొన్న వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సస్పెండ్ చేశారు. గత ఏడాది కాలంగా మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్‌లో డీఐగా పనిచేస్తున్న మహేందర్ రెడ్డిపై పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అతడు గ్యాంబ్లింగ్ హౌస్ నిర్వాహకులతో చెట్టాపట్టాలు, గంజాయి విక్రేతలు, సట్టా నిర్వాహకులు, రౌడీషీటర్లు, బెల్ట్ షాపుల నిర్వాహకులతో దోస్తీ పెట్టుకున్నాడు. మహేందర్‌రెడ్డి గంజాయి విక్రేతలతో స్నేహంగా ఉంటూ వారికి రక్షణగా ఉన్నాడన్న ఆరోపణలు కూడా వచ్చాయి. వీటికి బలం చేకూరేలా సదరు డీఐ మహేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు, పేకాట స్థావరంలో జరుపున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఉన్నతాధికారులు అంతర్గత విచారణ జరిపిన అనంతరం డీఐ మహేందర్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు.

# పద్మారావు గౌడ్ ప్రజల మనిషి

## -సేవలను కొనియాడుతూ కెటిఆర్ ట్వీట్



**తరంగాలు-హైదరాబాద్,**

ప్రజాసేవే పరమావధిగా భావించే పద్మారావు గౌడ్.. మాస్ లీడర్ అనే పదానికి నిర్వచనమని, సికింద్రాబాద్ ప్రజల ఇంటి మనిషని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పజ్జన్న నాలుగు దశాబ్దాలుగా తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారని తెలిపారు. 2001 నుంచి ఉద్యమ నాయకుడు కేసీఆర్ వెంట నడుస్తూ హైదరాబాద్ మహానగరంలో గులాబీ జెండాని రెపరెపలాడి స్తున్నారని చెప్పారు. కార్పొరేటర్‌గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ స్పీకర్‌గా.. పద్మారావు గౌడ్ సికింద్రాబాద్ ప్రజలకు, తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో సేవలు అందించారని వెల్లడించారు. ఇప్పుడు సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నారని చెప్పారు. పార్లమెంటులో పద్మారావు గౌడ్ గళం.. సికింద్రాబాద్‌కు బలమంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు

# రేవంత్‌కు పాలన చేతగావడం లేదు

## -అవగాహన లేకపోవడంతో నష్టం
## -ఎన్నికల ప్రచారంలో మాజీమంత్రి మల్లారెడ్డి



**తరంగాలు-హైదరాబాద్,**

సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులకు రాష్ట్రాన్ని పరిపాలించడం చేతకావడం లేదని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మెట్రోరైల్‌లో ప్రయాణించి వినూత్న ప్రచారం చేశారు. ఎల్‌బీనగర్ నుంచి కూకట్‌పల్లి వరకు మెట్రోరైల్‌లో ప్రయాణించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. గడిచిన నాలుగు నెలల కాలంలోనే చెరువులు, పొలాలు ఎండిపోయాయని, మహిళలకు పింఛన్లు రావడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో సునామి వచ్చినట్లు పరిస్థితులు మారిపోయాయని ఎద్దేవా చేశారు. పింఛన్లు, రైతుబంధు, రుణమాఫీ విషయంలో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మాటతప్పిందన్నారు. పార్లమెంట్‌లో ప్రశ్నించే సత్తా ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రజలకు రేవంత్‌రెడ్డిపై నమ్మకం పోయిందని అన్నారు. స్థానికుడనైన తనకు ఓటువేసి గెలిపించాలని లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, మల్లేశం, కంటోన్మెంట్ అభ్యర్థి నివేదిత, కూకట్‌పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

## -ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మల్లు రవి



**తరంగాలు-వనపర్తి**


నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి తరపున నర్సింగాయ పల్లి లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ శుభోదయం అనే కార్యక్రమం ద్వారా వనపర్తి మున్సిపల్ పరిధిలో ఉదయం కొన్ని వార్డులు సాయంత్రం కొన్ని వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నామని నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఎలాగైతే వనపర్తి నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, తనను గెలిపించి ఎలా ఆశీర్వదించారో అలాగే పార్లమెంటు ఎన్నికలలో కూడా కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవిని ఆశీర్వదించాలని వనపర్తి నియోజకవర్గ ప్రజలను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత త్వరగా అమలు చేసే విధంగా ముఖ్యమంత్రిని కోరుతామని ఈ సందర్భంగా తెలిపారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారంటీలను ప్రకటించింది. రాష్ట్రం ప్రకటించిన ఆరు గ్యారెంటీలతోపాటు ఈ ఐదు గ్యారంటీలను కూడా ప్రజలకు చేరుస్తున్నామని, నియోజకవర్గ ప్రజలు మల్లురవిని గెలిపించాలని కోరారు.

**నాగర్ కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి మాట్లాడుతూ**

వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి ప్రకటించిన శుభోదయం అనే కార్యక్రమానికి తను కూడా హాజరైనట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపునకు పార్టీ కార్యకర్తలు, నాయకులు నిస్వార్థంగా సేవ చేస్తున్నారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలు అడగడున బ్రహ్మరథం పడుతున్నారని రాహుల్ గాంధీ తుక్కుగూడలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఐదు గ్యారంటీలు ప్రకటించారని వాటిలో మొదటిది పేద మహిళల బ్యాంకు అకౌంట్లో ప్రతి సంవత్సరం లక్ష రూపాయలను వేసి వారి కుటుంబాన్ని ఆదుకునే ప్రయత్నం చేస్తారని, ఒకేసారి 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, డిగ్రీ, డిప్లమా పూర్తయిన వారికి శిక్షణ కాలంలో ప్రతి సంవత్సరం లక్ష రూపాయల చొప్పున అందజేసి వారికి ఉద్యోగం వచ్చే విధంగా కృషి చేస్తామని, ఉపాధి హామీ కూలీలకు రోజువారి కూలీ 400 రూపాయల చొప్పున పెంచుతామని, రైతు పండించిన అన్ని పంటలకు మద్దతు ధరను, పెట్టుబడి సహాయని పెంచుతామని తెలిపారు.

# ఇంతకు బిఆర్ఎస్ రద్దు చేస్తారా

## -హరీష్ సావాల్‌పై బల్మూరి ఎదురు ప్రశ్న



**తరంగాలు- హైదరాబాద్,**

తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థుల మరణాలకు కారణమైన మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కొత్త డ్రామాలతో వస్తున్నారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. గతంలో అనేక డ్రామాలకు ఆద్యుడు హరీష్ రావని అన్నారు. అలాంటి హరీష్ రావు అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి మలినం చేశారని విమర్శించారు. హరీష్ రావు అమరుల స్తూపాన్ని అపవిత్రం చేశారని పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. ఆగస్టు 15 లోగా రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని అన్నారు. రుణమాఫీ అమలు చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా అని సవాలు విసిరితే... హరీష్‌రావు తన రాజీనామా తో కొత్త డ్రామాకు తెర తీశారని మండిపడ్డారు. రూ. 2లక్షల రుణమాఫీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు బల్మూరి వెంకట్. ఆగస్టు 15 లోపు ఇచ్చిన మాట ప్రకారం హామీని నెరవేరుస్తామని చెప్పారు. తాను బాధ్యత తీసుకొని హరీష్ రావు రాజీనామాను ఆమోదించేలా చూస్తానన్నారు బల్మూరి వెంకట్.

తరంగాలు జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# అబ్బో.! అమ్మడి కోరికలు మామూలుగా లేవుగా.



పొడుగు కాళ్ళ సుందరి ఫరియా అబ్దుల్లా ఆచితూచి సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. జాతిరత్నాలు సినిమాతో సినిమాల్లోకి వచ్చింది ఈ హైదరాబాదీ అందం. తొలి సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. ఈ సినిమాలో అమాయకంగా నటించి ప్రేక్షకులను మెప్పించింది. జాతిరత్నాలు సినిమాలో చిట్టిగా ప్రేక్షకులకు దగ్గరయింది ఈ చిన్నది. ఆ తర్వాత పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో నటించింది. అలాగే నాగార్జున, నాగచైతన్య నటించిన బంగార్రాజు సినిమాలో స్పెషల్ సాంగ్ లోనూ నటించి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు అల్లరి నరేష్ తో కలిసి సినిమా చేస్తుంది. ఆ ఒక్కటి అడక్కు అనే టైటిల్ తో తెరకెక్కుతోన్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. మల్లి అంకం దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా కామెడీ ఎంటర్టైనర్ గా తెరకెక్కింది. ఇటీవలే ఈ సినిమా ట్రైలర్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే ఈ సినిమాతో అల్లరి నరేష్ మరోసారి హిట్ కొట్టడం ఖాయంగా కనిపిస్తుంది. ఇక ఈ సినిమా ప్రమోషన్స్ శరవేగంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఫరియా అబ్దుల్లా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ ఇంటర్వ్యూలో ఫరియా అబ్దుల్లా ఆసక్తికర కామెంట్స్ చేసింది. తనకు ఎలాంటి వరుడు కావాలో తెలిపింది. తనకు కాబోయే భర్త ..తనకన్నా కంటే హైట్ తక్కువున్నా పర్లేదు. కానీ అతడిలో మంచి సెన్సాఫ్ హ్యూమర్ ఉండాలి అని చెప్పుకొచ్చింది. అలాగే తన లైఫ్ లో ఎన్నో స్ట్రగుల్స్ ఉన్నాయని కానీ నా భర్త మాత్రం ఫన్ గా ఉంటే చాలు అని తెలిపింది. ఫరియా అబ్దుల్లా మంచి డాన్సర్ కూడా ఆమె సోషల్ మీడియాలో తన డాన్స్ వీడియోలను షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ చిన్నదాని డాన్స్ కు ఫ్యాన్స్ ఉన్నారు. ఫరియా అబ్దుల్లా ఇప్పుడు తమిళ్ ఇండస్ట్రీలోకి కూడా అడుగు పెడుతుంది. త్వరలోనే ఓ తమిళ్ సినిమాతో అక్కడ ఎంట్రీ ఇవ్వనుంది.




# శివభక్తురాలిగా తమన్నా

సంపత్ నంది కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం ఓదెల 2 . మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోంది. అశోక్ తేజ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే మేకర్స్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుందని తెలియజేశారు. ఓదెల ప్రపంచం నుండి శివశక్తికి సంబంధించిన ఎక్జయిటింగ్ న్యూస్ రాబోతుందని ప్రకటించారని తెలిసిందే. తాజాగా తమన్నా శివశక్తి రూపంలోకి ఎలా మారిందని తెలియజేస్తూ..మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఓదెల 2 సెకండ్ షెడ్యూల్ షూట్ మొదలైంది. ఓదెల 2 చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార చిత్రానికి గూస్‌బంప్స్ తెప్పించే మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూర్చిన అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 షూటింగ్‌ను ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం కాశీలో మొదలుపెట్టారని తెలిసిందే. ఈ ఫొటోలు ఇప్పటికే ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి.

# పెళ్ళికి రెడీ అయిన మేఘా ఆకాష్



సినిమా ఇండస్ట్రీలో పెళ్లిబాజాలు మోగుతున్నాయి. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో చాలా మంది పెళ్లి పీటలెక్కుతున్నారు. నిత్యం పదుల సంఖ్యలో పెళ్లిళ్లు జరుగుతున్నాయి. అలాగే సినీ సెలబ్రెటీలు కూడా పెళ్లిపీటలు ఎక్కుతున్నారు. ఇప్పటికే చాలా మంది పెళ్లి చేసుకొని అభిమానులను కుష్ చేశారు. టాలీవుడ్, బాలీవుడ్ లో పెళ్లిళ్ల హంగామా కనిపిస్తుంది. వరుణ్ తేజ్, లావణ్య అలాగే రకుల్ ప్రీత్ ఇలా కొంతమంది సెలబ్రిటీలు పెళ్లి చేసుకున్నారు. అదితి రావు హైదరి, తమన్నా పెళ్ళికి రెడీగా ఉన్నారు. ఇప్పుడు మరో టాలీవుడ్ హీరోయిన్ కూడా పెళ్లి పీటలెక్కనుందని తెలుస్తోంది. చేసింది కొన్ని సినిమాలే అయినా మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఒకే హీరోతో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసి అలరించింది ఇంతకు ఆమె ఎవరో గుర్తుపట్టారా. పై ఫొటోలో ఉన్న క్యూట్ భామ మరెవరో కాదు.. ముద్దుగుమ్మ మేఘా ఆకాష్. నితిన్ హీరోగా నటించిన లై అనే సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఈ చిన్నది. హనురాఘవాపుడు దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత మరో సారి నితిన్ తో కలిసి ఛల్ మోహన్ రంగ అనే సినిమా చేసింది. ఈ సినిమా కూడా నిరాశపరిచింది. ఆతర్వాత తమిళ్ ఇండస్ట్రీకి చెక్కేసింది. అక్కడ రజినీకాంత్ హీరోగా నటించిన పేట సినిమాలో కనిపించింది. అలాగే హిందీ భాషలోనూ నటించింది. శాటిలైట్ శంకర్ అనే సినిమాతో బాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. ఇదిలా ఉంటే ఈ చిన్నది ఇప్పుడు పెళ్లి పీటలెక్కనుందని తెలుస్తోంది. తాజాగా మేఘా ఆకాష్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ షేర్ చేసింది.. వెడ్డింగ్ వైబ్స్ అని రాసుకొచ్చింది. దాంతో ఈ చిన్నది పెళ్ళికి రెడీ అయ్యిందని ప్రచారం జరుగుతోంది. తమిళనాడుకు చెందిన ఓ రాజకీయ నాయకుడు కొడుకుని పెళ్లి చేసుకోనుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. మరి మేఘా పెళ్లి పై అప్డేట్ ఇస్తుందేమో చూడాలి

# పెళ్లినాటి గౌనుకు కొత్త అందాలు సమంత క్రేజీ నిర్ణయం



స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న సామ్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో నటించి టాప్ హీరోయిన్‌గా ఎదిగింది. కాగా, గత కొన్ని రోజులగా మయోసైటిస్ కారణంగా సామ్ సినిమాలకు కాస్త బ్రేక్ తీసుకుంది. కానీ, సోషల్ మీడియా వేదికగా మాత్రం తరచూ అభిమానులతో టచ్‌లోనే ఉంటూ వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకుంటోంది. తన పెళ్లినాటి గౌనును రీమోడలింగ్ చేయించి ఓ అవార్డు కార్యక్రమంలో ధరించింది. ప్రస్తుతం సామ్ నిర్ణయం చర్చనీయాంశమవుతోంది. సమంత 2017లో నాగచైతన్యను ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, పెళ్లైన నాలుగేళ్లకే వీరు విడిపోయారు. ఇక అప్పుడు వీరి వివాహం హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో జరిగింది. క్రైస్తవ పద్ధతిలో జరిగిన వివాహానికి ప్రత్యేకంగా వైట్ గౌన్‌ను సామ్ డిజైన్ చేయించుకుంది. ఆ గౌనును ఇప్పుడు బ్లాక్ కాక్‌టైల్ స్ట్రాప్‌లెస్ గౌనుగా మార్చేసింది. ముంబై వేదికగా జరిగిన 'ఎల్లే సస్టైనబిలిటీ అవార్డుల' కార్యక్రమంలో ఆ బ్లాక్ గౌనును ధరించి స్టేజ్‌పై మెరిసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను సామ్ తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. తనకెంతో ఇష్టమైన గౌనును రీమోడలింగ్ చేయించి ఈ కార్యక్రమం కోసం ఉపయోగించినట్లు తెలిపింది. తన అలవాట్లను మార్చుకోవడం, జీవనశైలిని మరింత స్థిరంగా చేసుకోవడంలో పాత దుస్తులను రీమోడలింగ్ చేయించడం కూడా ఒకటని పేర్కొంది. ప్రస్తుతం ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి.ల

# మమ్ముట్టి నటన అద్భుతం: విద్యాబాలన్



మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించిన 'కాదల్.. ది కోర్' ను ఉద్దేశించి నటి విద్యాబాలన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ చిత్రం తనకెంతో నచ్చిందన్నారు. 'ఈ మధ్యకాలంలో నేను ఎక్కువగా మలయాళీ చిత్రాలు చూస్తున్నా. మోహన్‌లాల్ సినిమాలంటే నాకెంతో ఇష్టం. ఆయన చిత్రాల్లో కామెడీ టైమింగ్ బాగుంటుంది. ఇటీవల నేను మమ్ముట్టి యాక్ట్ చేసిన 'కాదల్ ది కోర్' చూశా. ఆయన అద్భుతంగా నటించారు. సినిమా చూసిన తర్వాత దుల్కర్ సల్మాన్‌కు మెసేజ్ పంపించా. ఆ సినిమా నాకెంతో నచ్చిందని చెప్పా. నా సందేశాన్ని మమ్ముట్టికి చేరవేయమన్నా. బాలీవుడ్‌లో ఎంతోమంది స్టార్ హీరోలు ఉన్నప్పటికీ దురదృష్టవశాత్తూ ఇలాంటి చిత్రంలో యాక్ట్ చేయడానికి ఎవరూ ఆసక్తి చూపించరు' అని అన్నారు. అనంతరం ఆమె 'డర్టీ పిక్చర్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'స్మోకింగ్ ఎలా చేయాలో నాకు తెలుసు. కానీ ఎప్పుడూ దాని జోలికి వెళ్లలేదు. 'డర్టీ పిక్చర్' తర్వాత స్మోకింగ్ అలవాటుగా మారింది. కొన్ని రోజులపాటు దానిని కొనసాగించా. దానివల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**